

ఆంధ్రప్రభ
# గ్రేటర్ సమాచారం

## విద్యుత్ షాక్‌తో బాలుడి మృతి

**కూకట్‌పల్లి, మే 17 (ప్రభన్యూస్):** విద్యుత్ షాక్ తగిలి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ ఇంద్రానగర్‌కు చెందిన మహమ్మద్ పాషా కుమారుడు మహమ్మద్ ఇమ్రాన్(10) గురువారం కురిసిన భారీ వర్షానికి తన నివాసంలోకి వర్షపు నీరు చేరడంతో విద్యుత్ మోటర్ సహాయంతో వర్షపు నీటిని తొలగించేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. వెంటనే బాలుడిని చికిత్స నిమిత్తం కూకట్‌పల్లిలోని అమోర్ హస్పిటల్‌కు తరలించగా బాలుడు చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కారు బీభత్సం

**- వ్యక్తి మృతి, మరొకరికి తీవ్రగాయాలు**

సిటీబ్యూరో, ప్రభన్యూస్ : నగరంలో శుక్రవారం తెల్లవారుజామున రోడ్డుప్రమాదం జరిగింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డుపై వెళ్తున్న కారు అదుపుతప్పి పక్కనే పాలు అమ్ముతున్న వారిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో చనిపోగా.. మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. తెల్లవారుజామున 4గంటలకు జరిగిన కియా కార్నివల్ కారు డ్రైవర్ చేస్తున్న వ్యక్తి మద్యం మత్తులో వేగంగా రోడ్డు పక్కనున్న పాల వ్యాపారి మీదకు దూసుకెళ్లింది. మద్యం తాగి స్పీడ్‌గా వెళ్లడమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## కూకట్‌పల్లిలో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

సిటీబ్యూరో, ప్రభన్యూస్ : సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు మెరుపుదాడులు చేశారు. దాడుల్లో భాగంగా భారీగా ఎంఎండీఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. శేషాద్రినగర్లో కూకట్ పల్లి పోలీసులతో కలిసి ఎస్వోటీ పోలీసులు దాడులు చేశారు. శైలేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తుల నుంచి 3 గ్రాముల ఎంఎండీఏ స్వాధీనం చేసుకున్నారు. ఎంఎండీఏ, గంజాయిను ఎస్ వోటీ పోలీసులు పట్టుకున్నారు. తులసీనగర్లో జగద్గిరి గుట్ట పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి రోహిత్, తిలక్ సింగ్ అనే వ్యక్తుల నుంచి 45 గ్రాముల గంజాయి, 3 గ్రాముల ఎంఎండీఏ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి లోతుగా విచారిస్తున్నారు.




జనసమితిలో చేరుతున్న హుస్సేన్‌కు కండువా కప్పి ఆహ్వానిస్తున్న కొదండరామ్

## తెలంగాణ జనసమితిలో చేరిన ఇమామ్ హుస్సేన్

మియాపూర్, మే 17 (ప్రభన్యూస్) : ఏఐఎంఈపి పార్టీకి చెందిన శేరిలింగంపల్లినియోజకవర్గ అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ఆ పార్టీని వీడి తెలంగాణ జనసమితి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం నాంపల్లిలోని తెలంగాణ జనసమితి కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం సమక్షంలో ఇమామ్‌ఉస్సేన్ తన అనుచరగణంతో తెలంగాణజనసమితి లో చేరారు. ఈ సంధర్భంగా ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం, ఇమామ్‌ఉస్సేన్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇమామ్‌ఉస్సేన్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఆకర్షితులమయ్యామని, అందువల్లనే ఏఐఎంఈపి పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రసమితిలో చేరడం జరిగిందని వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని, పార్టీ ఆదేశాలను పాటింటి, పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈ సంధర్భంగా ఇమామ్‌హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా పార్టీలో చేరిన వారిలో ఓబుల్ రెడ్డి, డాక్టర్ కోటయ్య, సురేష్‌బాబు, ప్రసాద్, తదితరులు పార్టీలో చేరారు.

# సైదాబాద్ పోలీసుల విచారణపై ఆరోపణలు

- దాడి ఘటనలో చనిపోయిన మహిళ
- సాధారణ మరణంగా ఎఫ్ఐఆర్
- ఆధారాలు చూపినా నిందితులను గుర్తించని పోలీసులు
- డీసీపీని ఆశ్రయించిన బాధితులు, విచారణకు ఆదేశం

సిటీబ్యూరో, ప్రభన్యూస్ : సైదాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో మహిళా మృతి ఘటన కలకలం రేపుతోంది. ఇద్దరు మహిళల మధ్య జరిగిన గొడవ కారణంగా ఒక మహిళా తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతిచెందింది. కాగా ఈ ఘటనలో పోలీసుల విచారణపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గొడవ కారణంగానే మృతి చెందిందని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా..సైదాబాద్ పోలీసులు మాత్రం ఆమె అనారోగ్యంతో మృతి చెందిందని.. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాత సెక్షన్లు మార్చుతామంటూ కుటుంబ సభ్యులను తిప్పిపంపడంపై అనుమనాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే సింగరేణి కాలనీలో నివాసముండే శకుంతల భాయ్(60), ఆమె ఇంటిముందు కిరాణ దుకాణం నిర్వహించే సువర్ణ అనే మహిళలు గత నెల 25వ తేదీ రాత్రి కొట్టుకున్నారు. దీంతో మనస్తాపానికి గురైన శకుంతల అపస్మరకస్థితిలోకి వెళ్లింది, చికిత్స పొందుతూ ఈ నెల 1వ తేదీన మృతి చెందింది. అయితే గొడవ జరిగిన మరుసటి రోజు శకుంతలను దవాఖానలో చేర్పించి సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని, ఆ తరువాత తమ ఫిర్యాదుతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారని వెల్లడించారు. కానీ హత్య కేసు పెట్టాల్సిన పోలీసులు, కేవలం సాధారణ మరణంగా ధృవీకరిస్తూ కేసు నమోదు చేశారని ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నా ఎందుకు , నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శిస్తున్నారు. ఈ నేపధ్యంలో సైదాబాద్ పోలీసుల వ్యవహారం అనుమానంగా ఉందంటూ బాధిత కుటుంబ సభ్యులు డీసీపీని కలిశారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాత, గొడవ కారణంగా దెబ్బలు తగిలి మృతి చెందిందా? ఆ గొడవతో మనస్తాపానికి గురైందా? అనే అంశాలను పరిగణలోకి తీసుకొని తదుపరి విచారణ చేస్తామని బాధితులకు డీసీపీ భరోసా ఇచ్చారు. పోస్టుమార్టం రిపోర్టును వెంటనే తెప్పించి సమగ్ర దర్యాప్తు జరుపాలంటూ ఏసీపీని ఆదేశించినట్లు డీసీపీ చెప్పారు.



మృతురాలు శకుంతల భాయ్ (ఫైల్)

## ఘనంగా రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



వృద్ధాశ్రమంలో వృద్ధులతో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్

మియాపూర్, మే 17 (ప్రభన్యూస్): శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం మియాపూర్‌డివిజన్ పరిదిలోని దీప్తిశ్రీనగర్ షిరిడిసాయి వృద్ధాశ్రయంలో ఆయన అభిమానులు అన్నదానం నిర్వహించారు. అలాగే శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్‌గృహకల్పలో కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్‌ను శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు బిక్షపతియాదవ్ హజరై కట్‌చేశారు. ఈ సంధర్భంగా రవికుమార్‌యాదవ్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాఘువేంద్రరావు, ఎల్లేష్, రమేష్, రాజేష్‌గౌడ్, అశోక్, రవిముదిరాజ్, శ్రీనివాస్, శ్రీధర్‌గౌడ్, బాబు, శివ, నరసింహ, విజయలక్ష్మి ,జ్యోతి, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం



**జల్‌పల్లి, మే17 (ప్రభ న్యూస్):** సప్లమెంటరీ పరీక్షలు రాయడానికి వెళ్ళిన ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై యూసుఫ్ జాని తెలిపిన వివరాల ప్రకారం షాహిన్ నగర్, అలియన్ కాలనీలో నివాసం ఉంటున్న అబ్దుల్ కబీర్ (19) ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు రాస్తున్నాడు. 15న ఉదయం 8 గంటలకు శాలిబండలోని జూనియర్ కాలేజీలో పరీక్ష రాయడానికి వెళ్ళాడు. కానీ ఇంటికి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అతని కోసం పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

టెండరు ప్రకటన ('ఇ' ప్రొక్యూర్‌మెంట్ ద్వారా)

ఎన్ఐటి నెం.03/ఇఇ/జిహెచ్ఎంసి/డిఐవి-21/2024-25 తేది: 16.05.2024

రూ.206.70 లక్షల అంచనా వ్యయంతో (05) పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా నెం. 03/ఇఇ/జిహెచ్ఎంసి/డిఐవి-21/2024-25 (ఐటం నెం.01 నుండి 05) తేది: 16.05.2024 ప్రకారం టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. వెబ్‌సైట్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌పై 20.05.2024న మ. 02.00 గం.ల నుండి బిడ్లు అమ్మకం కొరకు తెరచి ఉండును. బిడ్లు సమర్పించుటకు చివరి తేది: **27-05-2024న మ.గం. 02.00 ల వరకు.** సమర్పించు సమయానికి ఒక గంట ముందు బిడ్ అమ్మకం ముగియును. తదుపరి వివరాలను వెబ్‌సైట్ https://tender.telangana.gov.in పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, ఎస్ఎల్‌పి జోన్, జిహెచ్ఎంసి

Ro No.12121-PP/CL/Advt/1/2024-25, Dt. 17.05.2024

WANTED FACULTY

MNR Teacher Education College, Kukatpally, Hyd.

Asst. Professors in Pedogogy English, Mathematics, Physical Education & Perspectives in Education and Education for M.Ed. Dept.

**Qualifications:** Masters Degree in the discipline & M.Ed with 55% marks in both the degrees. **UGC NET / SLET** in Education.Physical Education M.PEd with 55% Marks & UGCNET in Physical Education.
Interested candidates may apply with xerox copies of all certificates on or before **23.05.2024** to the **Email Id: mnrteckp@gmail.com**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడె లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **29.05.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942510119 | జె పి కుమార్ | తండ్రి లేట్ జోస్యం క్రిష్ణమూర్తి | 17 2 777 బి 35 ఎఫ్2 మాదన్నపేట వాటర్ ట్యాంక్ దగ్గర సైదాబాద్ హైదరాబాద్ హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ 17 2 777 బి 35 ఎఫ్2 మాదన్నపేట వాటర్ ట్యాంక్ దగ్గర సైదాబాద్ హైదరాబాద్-500059 | 06/01/2024 | 59165.5738 |
| జూబ్లీహిల్స్ | 103942510091 | మీసాల శివనాథ్ | తండ్రి మీసాల అశోక్ | 8 2 29 వార్డు 8 సర్కిల్ 8వ ప్రతాప్ నగర్, మై హోం శేరిలింగంపల్లి ఖైరతాబాద్ హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ 8 2 29 వార్డు 8 సర్కిల్ 8వ ప్రతాప్ నగర్, మై హోం శేరిలింగంపల్లి ఖైరతాబాద్ -500 082 | 04/01/2024 | 174993.853 |
| జూబ్లీహిల్స్ | 103942510114 | బత్తుల ఎస్ గౌడ్ | తండ్రి బత్తుల పండరయ్యా | 5 3 100 40 వీకర్ సెక్షన్ కాలనీ గౌతమీ నగర్ సాహెబ్ నగర్ వి ఎం ఆర్ ఎస్‌డిఎస్ మోడల్ హై స్కూల్ దగ్గర వనస్థలిపురం హయత్‌నగర్ రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్ 5 3 100 40 వీకర్ సెక్షన్ కాలనీ గౌతమీ నగర్ సాహెబ్ నగర్ వి ఎం ఆర్ ఎస్‌డిఎస్ మోడల్ హై స్కూల్ దగ్గర వనస్థలిపురం హయత్‌నగర్ 500070 | 06/01/2024 | 2135339.34 |
| జూబ్లీహిల్స్ | 103942510270 | కొక్కొండ ఎస్ రెడ్డి | తండ్రి కె బాల్ రెడ్డి | 11 3 292 39 ఎ మరియు బి ఫ్లాట్ నెం. ఎఫ్3 పార్సిగుట్ట సాయి నాథ్ అపార్ట్‌మెంట్స్ శ్రీనివాస నగర్ సికింద్రాబాద్ హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ 11 3 292 39 ఎ మరియు బి ఫ్లాట్ నెం. ఎఫ్3 పార్సిగుట్ట సాయి నాథ్ అపార్ట్‌మెంట్స్ శ్రీనివాస నగర్ సికింద్రాబాద్ 500061 | 22/01/2024 | 461286.07 |
| జూబ్లీహిల్స్ | 103942510138 | కొక్కొండ ఎస్ రెడ్డి | తండ్రి కె బాల్ రెడ్డి | 11 3 292 39 ఎ మరియు బి ఫ్లాట్ నెం. ఎఫ్3 పార్సిగుట్ట సాయి నాథ్ అపార్ట్‌మెంట్స్ శ్రీనివాస నగర్ సికింద్రాబాద్ హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ 11 3 292 39 ఎ మరియు బి ఫ్లాట్ నెం. ఎఫ్3 పార్సిగుట్ట సాయి నాథ్ అపార్ట్‌మెంట్స్ శ్రీనివాస నగర్ సికింద్రాబాద్ 500061 | 08/01/2024 | 453477.05 |
| జూబ్లీహిల్స్ | 103942510104 | తిరుమాని ఎస్ కుమార్ | తండ్రి బొల్లి గుండయ్య | 12 1 1152 1 సీతారాం బాగ్ జెట్ కేఫ్ దగ్గర, ఓల్డ్ మల్లేపల్లి నాంపల్లి హైదరాబాద్ తెలంగాణ 500001 | 05/01/2024 | 670614.162 |

వేలం తేది : 29.05.2024న మ॥3.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్